క్లుప్తంగా

వైఎస్సార్ జయంతి సందర్భంగా అన్నదానం



కర్లపాలెం: వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చి అన్నదాతగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా యువకులంతా కలసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కొనియాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా నల్లమోతువారి పాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు మార్పు రత్నంల సహకారంతో రాజన్న ప్రసాదం టీమ్ వ్యవస్థాపకుడు కొక్కిలిగడ్డ రామరాజు ఆధ్వర్యంలో సోమవారం కర్లపాలెం సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోన రఘుపతి, సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యంలు ప్రారంభించారు. సుమారు 1000 మందికి అన్నదానం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



రేపల్లెరూరల్: ప్రజా సమస్యల పరిష్కార వేదికతో ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించటం జరుగుతుందని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో హెలా షారోన్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆర్డీవో వెల్లడించారు.

విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌లు అందజేత



రేపల్లె రూరల్: పట్టణంలోని ట్రిబుల్ ఎస్ హైస్కూలు, మున్సిపల్ హైస్కూలు విద్యార్థులకు సోమవారం స్టూడెంట్ కిట్‌లను రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవోలు కేసనశెట్టి సురేష్, రత్నశేఖర్, హెచ్‌ఎంలు శ్రీదేవి, మణిమాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్నేహశీలి వెంకటేశ్వర్లు

బాపట్ల: ఆపదన్నవారికి తన వంతు సహకారం అందించడంలో మేటిగా నిలిచిన మైదుకూరి వెంకటేశ్వర్లు మృతి బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని రామకృష్ణాపురంలోని రజకపేటకు చెందిన ప్రముఖ వ్యాపారి మైదుకూరి వెంకటేశ్వర్లు (చేపల వెంకటేశ్వర్లు) ఆదివారం రాత్రి అకాల మరణం చెందటంతో సోమవారం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ముందుగా వెంకటేశ్వర్లు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. రామకృష్ణాపురం రజక పేటలో మహాలక్ష్మీ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఆయన సేవలను కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, నాయకులు అంగలకుదురు శరాబంధీ, ఎస్.లక్ష్మీనారాయణ, సాయి ఉన్నారు.

26 నుంచి పద్మశాలీయ బ్రాహ్మణ సంఘం మహాసభలు



భట్టిప్రోలు: ఈ నెల 24 నుంచి అహోబిలంలోని పద్మశాలీయ అన్న సత్రంలో అఖిల భారత పద్మశాలీయ బ్రాహ్మణ పురోహిత సంఘం 26వ మహాసభలు జరుగుతాయని పద్మశాలీయ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన భట్టిప్రోలు వచ్చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు కొనసాగే ఈ సభలలో భాగంగా శ్రీ మార్కండేయ మహాయజ్ఞం, భద్రావతీదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర కార్యక్రమాలు సంఘ అధ్యక్షులు బొజ్జన్న పంతులు ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యునెస్కో వాస్తు పండిట్ అవార్డు గ్రహీత వంగర చలమయ్య సిద్ధాంతి, రాష్ట్ర పద్మశాలీయ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు గోలి ధర్మారావు, తిరువీధుల కాశిదాసు, పోలన శివశంకరరావు, వంగర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభాకర్‌కు వంగర చలమయ్య సిద్ధాంతి రూపొందించిన పంచాంగం పుస్తకాన్ని అందించి ఘనంగా సన్మానించారు.

ప్రజల గుండెల్లో రాజన్న జ్ఞాపకాలు పదిలం



పేటేరులో పండ్లు, రొట్టెలు పంచి పెడుతున్న రావు ప్రభాకరరావు, నాయకులు



భట్టిప్రోలులో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు



అద్దేపల్లిలో అన్నదానంలో పాల్గొన్న వరికూటి అశోక్‌బాబు



కొల్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న అశోక్‌బాబు, నాయకులు



రేపల్లెలో నివాళులర్పిస్తున్న పట్టణ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి, చైర్‌పర్సన్ కట్టా మంగ

- మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి
- వాడవాడలా పండుగలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి
- పలు చోట్ల పేదలకు అన్నదానాలు

బాపట్ల: ప్రజల గుండెల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జ్ఞాపకాలు శాశ్వతమని వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని మూర్తిరక్షణ నగర్, డీఎంపల్లి, కర్లపాలెం రోడ్డులోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ పాలన అంటే ఇలా ఉండాలని చేసి చూపిన గొప్ప నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ వంటి పథకాలతో ఎంతో మందికి కార్పొరేట్ వైద్యం అందించిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని గుర్తు చేసుకున్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి పాలన కొనసాగించిన ముఖ్యమంత్రిగా ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారని చెప్పారు.

కార్యకర్తలు అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. 40 శాతం ఓటు బ్యాంకు ఉన్న వైఎస్సార్ సీపీ మళ్లీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, పార్టీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, కోకి రాఘవరెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, షేక్. సయ్యద్‌పీర్, ఆట్ల ప్రసాదరెడ్డి, గంగిశెట్టి రత్తయ్య, చింతల రాజశేఖర్‌బాబు, షోహిత్, కొక్కిలిగడ్డ చెంచయ్య,సోముల రాజశేఖర్‌రెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా,అడే చందు, వడ్డిముక్కల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండె గుడిలో కొలువైన నేత వైఎస్సార్

భట్టిప్రోలు: ప్రతి పేదవాని గుండె గుడిలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లిలో ఇటీవల దుండగులు వైఎస్సార్ విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పంటించిన నేపథ్యంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ 75వ జయంతి పురస్కరించుకుని సోమవారం ఇదే విగ్రహం వద్ద అశోక్‌బాబు 108 కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎక్కడైతే పోలీసులు లాఠీఛార్జ్ చేశారో అక్కడే సగౌరవంగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అందరితో కలసి భోజనం చేశారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ వైఎస్సార్ విగ్రహాలు తొలగిస్తేనో, ధ్వంసం చేస్తేనో ఆయనది మర్చిపోయే రూపం కాదని అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయన రూపం శాశ్వతమని స్పష్టం చేశారు. విశ్వసనీయతకు, మంచితనానికి, ప్రజా సంక్షేమానికి మారు పేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని తెలిపారు. అద్దేపల్లిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. దళితవాడలో మహిళలు కాయగూరలు కోసి అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సేవలు అందించారు. వైఎస్సార్ జయంతి వేడుకలను మండలంలోని ప్రతి గ్రామంలో కనుల పండువగా నిర్వహించారు. భట్టిప్రోలు దళితవాడ, వెల్లటూరు, పల్లెకోన, ఐలవరం, సూరేపల్లి, కోనేటిపురం గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్‌లు కట్ చేశారు. పెదపులివర్రు, కోళ్లపాలెం, ఓలేరు, తూర్పుపాలెం, దాసరిపాలెం, రాచూరు, వేమవరం తదితర గ్రామాలలో వైఎస్సార్ చిత్ర పటాలకు పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, మాజీ సర్పంచ్ కంభం మరియమ్మ, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, ఎంపీటీసీ సభ్యులు రావు రాజేశ్వరి, గద్దె సుశీల, దారావత్ కుమారీభాయ్, కొతరపు పద్మావతి, వైఎస్సార్ సీపీ నాయకులు గోవర్ధనగిరి పెదబుజ్జి, దావూరి నాగమల్లేశ్వరరావు, తలకొల యలమంద, కంభం ఫకీర్, దారా చెన్నయ్య, వేల్పూరి చిన్నారి, వేల్పూరి నాగేశ్వరరావు, పీజీ అరుణ్‌శాస్త్రి, మద్దుల గిరి, పీఎస్ఆర్ ప్రసాద్, కె. శ్రీనివాసరావు, కె.బాలు, కె.వెంకట్రామయ్య, గోలి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేవంటూ మైక్‌ల కట్

వైఎస్సార్ విగ్రహాల వద్ద మైక్ పర్మిషన్ లేకపోవడంతో పోలీసులు అడ్డు చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ పరిస్థితిని ఎదుర్కొన్నారు. అద్దేపల్లిలో భట్టిప్రోలు ఎస్‌ఐ కాసుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. మైక్‌ల్లో మాట్లాడటానికి అనుమతి ఇవ్వకపోవడంతో విగ్రహాల వద్దే అశోక్‌బాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో టీడీపీ నాయకుల ఫ్లెక్సీల ఏర్పాటు, కార్యక్రమాల నిర్వహణకు పర్మిషన్ అవసరం లేదా అని పోలీసులను అశోక్‌బాబు ప్రశ్నించారు.



కర్లపాలెం రోడ్డులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కోన రఘుపతి

వలివేరులో..

చుండూరు మండలం వలివేరులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు గాది శివరామకృష్ణారెడ్డి, సర్పంచ్ పందిపాటి ఏసు, ఎంపీటీసీ సభ్యులు అమృతలూరి ప్రవీణ్, పార్టీ నాయకులు చీడేపూడి సాంబిరెడ్డి, విప్పల వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి

రేపల్లె రూరల్: జన హృదయ నేతగా పేరు గాంచిన వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు చేసిన సేవలు ఎనలేనివని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా చెరుకుపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ,, 108 వంటి అనేక పథకాలతో పేదలకు చేసిన మేలు మరువలేనిదన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులకు విద్యా ప్రదాతగా నిలిచారన్నారు. ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఇబ్బందులు పడరాదన్న ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపొందించి అనేక మందికి వైద్యసేవలను ఉచితంగా చేరువ చేసిన ఘనత ఆ మహానేతకే దక్కిందన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతు బాంధవునిగా పేరొందారన్నారు. ఆ మహానేతను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన మహానేతకు జన నీరాజనం

పిట్టలవానిపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీపీ సీతారామరాజు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. భవనంవారిపాలెం, చోడిపాలెం,కోమలి, సంగుపాలెం,అల్లూరు శివారు రెడ్లపాలెం, పిట్టువారిపాలెం, మంతెనవారిపాలెం, పిట్టలవానిపాలెం గ్రామాలలో నాయకులు, గ్రామస్తులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చందోలు పార్టీ కార్యాలయం వద్ద చేబ్రోలు వీరయ్య, మునీర్, ప్రసాద్, సాలేహ, కరిముల్లా తదితరులు నివాళులు అర్పించారు.

- రెడ్డిపాలెం, పిట్టువారిపాలెం, కప్పలవారిపాలెం, జీఎస్‌పాలెం, పిట్టలవానిపాలెం గ్రామాలలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమాల్లో మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
- ఖాజీపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్న రాజు, యువజన విభాగం మండల మాజీ కన్వీనర్ వాలి వెంకట శివారెడ్డి, మండే విజయ్‌కుమార్, బడుగు ప్రకాశరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దెందుకూరి సీతారామరాజు, కూసంపూడి దేవేంద్రరాజు కేక్ కత్తిరించి స్వీట్లు పంచిపెట్టారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో పార్టీ నాయకులు మోదుగుల బసవపున్నారెడ్డి, డేగల రవిరెడ్డి, గోవతోటి విజయ్, సుదర్శన్, మారుబోయిన శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.
- భవనంవారిపాలెం గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సింధు, కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా మద్దికర ఝాన్సీలక్ష్మి, ధనగోవిందరెడ్డి, దొంతిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ బడుగు మాధవి, శ్రీనివాసరెడ్డి, అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, భరత్‌రెడ్డి, సుబ్బయ్య, వెంకటరెడ్డి, శివయ్య ఉన్నారు. పిట్టువారిపాలెం సర్పంచ్ యేట్ర అశ్వినిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు.

రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్సార్

రేపల్లె రూరల్: ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డికే దక్కుతుందని, ఆయన రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడారు. మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి వ్యవసాయారంగానికి పెద్దపీట వేస్తూ బీడు భూములను సైతం పంట భూములుగా మలిచేందుకు జలయజ్ఞంతో రాష్ట్రంలో మహాయజ్ఞానికి నాంది పలికారన్నారు. వృధాగా సముద్రపు పాలవుతున్న నదీ జలాలను పంట భూములకు మరల్చేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను తన భుజ స్కందాలపైకి ఎత్తుకుని లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించి మహనీయునిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. రైతులకు పావలా వడ్డీరుణాలు, ఉచిత విద్యుత్ అందించి రైతు పక్షపాతిగా పేరుగాంచారన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపించిన రాజన్న మనముందు లేకపోయినా మనందరి హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయారన్నారు. రాజన్న బాటలో ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతున్నాడని చెప్పారు. అనంతరం బస్టాండ్ సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, నాయకులు షేక్ ఫరీద్, అల్లంశెట్టి శ్రీనివాసరావు, పట్టెం శ్రీనివాసరావు, జడల వాసు, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, అద్దేపల్లి వెంకట స్వామి, బేతపూడి కోటేశ్వరరావు, పీఎస్‌టీ శర్మ, ఆకురాతి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పేటేరులో..

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాన్ని మండలంలోని పేటేరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి, సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. పండ్లు, రొట్టెలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జ్ కనపర్తి రవికిరణ్, మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కీర్తి అజరామరం

వేమూరు: దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికి కొనసాగుతున్నాయని నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేమూరు బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలదండలు వేసి నివాళులర్పించారు. వేమూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కోగంటి లవకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, దాది సుబ్బారావు, విష్ణుమొలకల వెంకట రెడ్డియ్య, గాజుల భాను ప్రకాశ్, దున్నా మేరీసుబాబు, గోపాలం రాము, బొల్లిముంత శ్రీనివాసరావు, బొల్లిముంత వెంకటేశ్వరావు, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, గుమ్మడి దానియేలు, షేక్ బుజ్జీ, మూల్పూరు రాజేష్, తలతోటి సువర్ణరావు, జంపని పురుషోత్తం, షేక్ దాద్ బుడే, మైలా చంద్ర సేన, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ స్థానం పదిలం

కొల్లూరు : పేదల బతుకుల్లో మార్పులు వచ్చే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన దివంగత మాజీ సీఎం వైఎస్సార్ వారి గుండెల్లో పదిలమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతిని పునస్కరించుకొని స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, వారి ఆర్థిక స్థితి గతులు మెరుగు పడటానికి నాడు వైఎస్సార్ కంకణం కట్టుకుని పనిచేస్తే, ఆయన కుమారుడు మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసి ప్రజా నాయకుడిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని దోనేపూడి, పోతార్లంక, క్రాప, అనంతవరం, చిలుమూరు, ఈపూరు, ఈపూరులంక, క్రీస్తులంక తదితర గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేచి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం, కోఆప్షన్ సభ్యుడు షేక్ బాజి, సర్పంచి మేకతోటి శ్రీకాంత్, వార్డు సభ్యురాలు అత్తోట రత్నకుమారి, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిలకా ప్రకాశం, నర్ర బుల్లిబాబు, కూచిపూడి మోషే, ఆళ్లమూడి మధు, కనపర్తి మోహన్‌రావు, కొల్లూరు శ్రీనివాసరావు, గరిక రమేష్, పరిశ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్సార్

నిజాంపట్నం: పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీ మోపిదేవి సోదరుడు మోపిదేవి హరనాధబాబు అన్నారు. నిజాంపట్నంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో సోమవారం మోపిదేవి హరనాధబాబు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోపిదేవి హరనాధబాబు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ నాడు పులి చింతల ప్రాజెక్టును పూర్తి చేసి పుష్కలంగా డెల్టాకు సాగునీరు అందించేలా చేశారన్నారు. ఆ మహనుభావుడి ఆశయాలను ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేశారన్నారు. గడిచిన 5 సంవత్సరాలు ప్రజలకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ప్రసాదం వాసుదేవ, మోపిదేవి శ్రీనివాసరావు, నాజర్‌ఖాన్, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

నగరం: పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ మహనేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉప్పాల వెంకటేశ్వరావు, లుక్కా బాపనయ్య, నాయకులు నాగరాజు, నారయణరావు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఈదుపల్లిలో..


దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలోని ఈదుపల్లి గ్రామంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి స్వరంచ్ చింతల పవన్‌కుమార్, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. చినమట్లపూడి, చల్లమ్మఅగ్రహారం, పూడివాడ గ్రామాలలోని వైఎస్సార్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వైఎస్సార్ సంక్షేమ పథకాలు ప్రజారంజకం


కర్లపాలెం: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజా రంజకమైనవని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా సోమవారం కర్లపాలెం కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న మహానేత వైఎస్సార్ భారీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కోన మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. కర్లపాలెం మండలంలోని పలు గ్రామాలలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు, చిత్ర పటాలకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాతనందాయపాలెంలో మహిళలు ప్రత్యేకంగా వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, సర్పంచ్‌లు మాడా సుబ్రమణ్యం, యల్లావుల సురేష్‌రాదవ్, అక్కల శ్రీనివాసరెడ్డి, పిట్టు నాగాంజనేయరెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, ఎస్‌కె ఆసిఫ్ అలీ, వైఎస్సార్ సీపీ నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, ఆట్ల అయ్యప్పరెడ్డి, తాజుద్దీన్, పులుగు మునిరెడ్డి, చిక్కాల సాగర్, మనోహర్, కావూరి శ్రీనివాసరెడ్డి, కంకిపాటి నాగరాజు, మహేష్, ధర్మేంద్ర తదితరులు ఉన్నారు.




కర్లపాలెంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి




ఖాజీపాలెం శివారు కప్పలవారిపాలెంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న కోన రఘుపతి



నిజాంపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మోపిదేవి హరనాధబాబు



నగరంలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



భవనంవారిపాలెంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న స్థానిక నాయకులు

విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

రేపల్లె రూరల్: నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మేలైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని విజిలెన్స్ అండ్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐ నాగేశ్వరరావు సూచించారు. పట్టణంలోని పలు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు నకిలీవి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. యజమానులు తమ దుకాణాలకు ఎంత స్టాక్ వస్తున్నది.. ఎంత విక్రయిస్తున్నదీ, నిల్వలు ఉంచిన వివరాలను విధిగా స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఆయా వస్తువుల ధరలను ధరల పట్టికలో నమోదు చేసి నిత్యం వినియోగదారులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. సాహితీ ఏజెన్సీలో రూ.1.2 లక్షల విలువ చేసే విత్తనాలకు ఫారం-సీ లేనందున ఏజెన్సీ కేంద్రంలో విత్తనాలను నిలుపుదల చేశామన్నారు. తనిఖీలు నిర్వహించిన వారిలో వ్యవసాయశాఖ అధికారి సీహెచ్ రవికుమార్, ఏడీఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ఏవోలు తిరుమలరావు, ఆర్.విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

కార్మిక హక్కుల సాధనకు ఆందోళన

రేపల్లె రూరల్: కార్మికుల హక్కులను కాపాడేందుకు జులై 10న దేశవ్యాప్తంగా మండల కేంద్రాలలో జరిగే ఆందోళన కార్యక్రమాలలో కార్మికులు ఐక్యమత్యంతో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. లేబర్‌కోడ్‌లు అమలు జరిగితే కార్మిక చట్టాలలో సారం పోతుందన్నారు. హక్కుల సాధనకు కార్మికులు సమ్మె చేయటానికి వీలులేకుండా పోతుందని, పనివేళలు పెంచటం, జీతాలు పెంచకపోవటం, నిర్బంధత్వాన్ని తీవ్రతరం చేయటం యజమానులకు తేలికవుతుందన్నారు. ఉద్యమాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. లేబర్‌కోడ్‌లను వెంటనే ఆపివేయాలని, తదితర డిమాండ్ల సాధనకు సమ్మె చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో సీఐటీయు నాయకులు ధర్మరాజు, వెంకటేశ్వరరావు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.